RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 27 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | శుక్రవారం 1-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి TELANGANA VANI TELUGU DAILY
తెలుగు దినపత్రిక The Voice of Telangana
R N I No. APTEL/2012/53127

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



## ‘అబార్షన్’ చట్టంపై కీలక సూచనలు

**- గర్భం దాల్చిన అత్యాచారానికి గురైన 15 ఏళ్ల బాలిక**

**- 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతించిన సుప్రీంకోర్టు**

**- మైనర్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఎయిమ్స్ ఆందోళన**

**న్యూఢిల్లీ** అత్యాచారానికి గురైన మైనర్ బాలిక అబార్షన్ కేసులో సుప్రీం కోర్టు గురువారం సంచలన ఆదేశాలు జారీచేసింది. 15 ఏళ్ల బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం అనుమతిచ్చింది. కానీ, దీనిపై క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసిన ఎయిమ్స్ ఈ దశలో అబార్షన్ వల్ల ఆ బాలిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రానికి కీలక సూచనలు చేసిన సుప్రీం కోర్టు అత్యాచార బాధితుల కోసం చట్టాలను సవరించాలని పేర్కొంది. మహిళకు ఇష్టం లేకుండా గర్భాన్ని కొనసాగించమని మరీ ముఖ్యంగా బాలికను బలవంతం చేయలేమని సుప్రీంకోర్టు ఇటీవల ఈ కేసులో వ్యాఖ్యానించింది. అనంతరం బాలిక అబార్షన్‌కు అనుమతిచ్చింది. ఈ క్రమంలోనే క్యూరేటివ్ పిటిషన్ వేసిన ఎయిమ్స్ బాలికకు ఈ దశలో అబార్షన్ చేస్తే ఆమె ప్రాణాలకు ప్రమాదమని పేర్కొంది. “ఈ క్యూరేటివ్ పిటిషన్‌ను ఆవేదనతో తీసుకొస్తున్నాం. ఈ దశలో అబార్షన్ సాధ్యం కాదు. అలా చేయడం వల్ల ఆమె ఆరోగ్యంపై దీర్ఘకాలికంగా తీవ్ర ప్రభావం పడుతుంది, ఇక్కడొక అవకాశం ఉంది ప్రసవానికి ఇంకా నాలుగు వారాలే సమయం ఉంది కాబట్టి బిడ్డను కని, ఎవరికైనా దత్తత ఇచ్చే అంశాన్ని పరిశీలించొచ్చు, ఇదంతా బాధితురాలి క్షేమం కోసమే” అని ఎయిమ్స్ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కోర్టుకు నివేదించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పందిస్తూ “మైనర్ బాలికపై అత్యాచారానికి సంబంధించిన కేసు ఇది ఈ ఘటన క్షోభ ఆమెను జీవితాంతం వెంటాడుతుంది. ఆమె ఎంత వేదనను అనుభవించిందో ఊహించుకోండి ఆమె ఆరోగ్యంపై శాశ్వత ప్రభావం చూపకపోతే అబార్షన్ చేయాలి బాలికకు ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందుల గురించి ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలి

2లో..

## విద్యార్థులకు నాణ్యమైన వస్తువులు అందించాలి

**- జూన్ 15 నాటికి స్కూల్స్‌కి యూనిఫాం చేరాలి**



**హైదరాబాద్** విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని, వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని, సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

2లో..

## వీహెచ్, శివధర్ రెడ్డిలకు కీలక పదవులు

**- జీవో జారీ చేసిన సీఎస్**



**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంత రావు కు కొత్త పదవి కట్టబెట్టారు. కాంగ్రెస్ లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వీహెచ్ రేవంత్ బాధ్యతల స్వీకరణ నాటి నుంచి మద్దతుగా నిలిచారు. ఇదే సమయంలో ఈ రోజు డీజీపీగా పదవీ విరమణ చేసిన శివధర్ రెడ్డికి కొత్త బాధ్యతలు కేటాయించారు. కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులు అయ్యారు. ఈ ఇద్దరి పదవుల ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. సీనియర్ నాయకుడు వీ. హనుమంత రావుకు కూడా ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించారు. హనుమంతరావును బీసీ సంక్షేమం, అభివృద్ధి విభాగాలకు ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. అదే విధంగా రాష్ట్ర డీజీపీగా సేవలు పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి బత్తుల శివధర్ రెడ్డిని రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు

2లో..

## పేదరికమే ఇందిరమ్మ ఇండ్లకు అసలైన అర్హత

**- మే చివరి నాటికి డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయింపు**



**హైదరాబాద్** రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు ఏస్థాయిలో కూడా ఉన్నా కూడా మే నెల చివరి నాటికి లబ్ధిదారులను గుర్తించి కేటాయించాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న ఇండ్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి మెదక్, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో హౌసింగ్ రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి ఇంతవరకు ఖర్చు చేసిన మొత్తాన్ని మినహాయించి , తదుపరి అవసరమైన వ్యయాన్ని ఐదు లక్షల లోపు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందచేస్తామని వెల్లడించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్ కె లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే నిర్మించుకునేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ఇండ్ల నిర్మాణాలకు గ్రీన్ ఛానల్‌లో నిధులు

2లో..

## “రక్షణ సేన”గా మారిన రాష్ట్ర సేన

- కవిత కొత్త పార్టీకి ఈసీ గ్రీన్ సిగ్నల్
- కానీ పార్టీ పేరులో మార్పు!
- అధికారిక ఉత్తర్వులు వెలువరించిన ఈసీ



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలె ఒక కొత్త పార్టీ అవతరించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కవిత తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో గత నెల 25వ తేదీన గ్రాండ్‌గా పార్టీ పేరును ప్రకటించారు. ఈ క్రమంలోనే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద తమ పార్టీ పేరును రిజిస్ట్రేషన్ కోసం పంపించారు. అయితే కేంద్ర ఎన్నికల సంఘం మాత్రం తెలంగాణ రాష్ట్ర సేన కాకుండా తెలంగాణ రక్షణ సేన పేరును అధికారికంగా కల్వకుంట్ల కవిత పార్టీకి కేటాయిస్తూ తాజాగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ రక్షక సేన పార్టీని గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం

2లో..

## అమెరికా పద్ధతి మార్చుకుంటే చర్చలకు మేం సిద్ధం

**- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్**



టెహ్రాన్ అమెరికా తన వైఖరి మార్చుకుంటే, దౌత్యమార్గంలో చర్చలు జరపడానికి టెహ్రాన్ సిద్ధంగా ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. రెచ్చగొట్టే చర్యలు, మితిమీరిన విధానాలకు వాషింగ్టన్ స్వస్తి పలికితేనే దౌత్య ప్రక్రియను ముందుకు తీసుకెళతామని ఆయన గురువారం తెలిపారు. జపాన్ ప్రధాని సనాయే టకాయిచీతో ఫోన్‌లో మాట్లాడిన పెజెష్కియాన్, గల్ఫ్ మరియు హర్మూజ్ జలసంధిలో ప్రస్తుత అభద్రతకు అమెరికా, ఇజ్రాయెల్ చర్యలే కారణమని ఆరోపించారు. ఇరాన్ నౌకలపై అమెరికన్ సముద్రపు దొంగతనాన్ని ఆపాలని, దానిని అందరూ ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంభాషణలో భాగంగా హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న జపాన్ నౌక, సిబ్బందిని విడిచిపెట్టడంపై ఇరువురు నేతలు చర్చించారు. ముగ్గురు జపాన్ సిబ్బందితో ఉన్న తమ నౌకను సురక్షితంగా పంపడాన్ని సానుకూల పరిణామంగా భావిస్తున్నట్లు టకాయిచీ పేర్కొన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు త్వరగా పునఃప్రారంభమై తుది ఒప్పందం కుదరాలని ఆమె ఆకాంక్షించారు. హోర్ముజ్ జలసంధిలో అన్ని దేశాల నౌకలకు స్వేచ్ఛాయుత, సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలని ఆమె గట్టిగా కోరారు. కాగా, పర్షియన్ గల్ఫ్ నేషన్ డే సందర్భంగా పెజెష్కియాన్ మాట్లాడుతూ, సముద్ర మార్గాలపై దిగ్బంధనం విధించడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ఇది ప్రపంచ శాంతికి ముప్పు అని అన్నారు. పాకిస్థాన్‌లో విఫలమైన చర్చల అనంతరం అమెరికా హోర్ముజ్ జలసంధిపై దిగ్బంధనం విధించిన విషయం తెలిసిందే.

## పోలీస్ శక్తి అంటే గౌరవంగా జీవించడమే

**- వీడ్కోలు సభలో డీజీపీ శివధర్ రెడ్డి**



**హైదరాబాద్** తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి పదవీ విరమణ చేశారు. డీజీపీగా పదవీకాలం ముగియడంతో పోలీస్ అకాడమీలో డీజీపీ శివధర్ రెడ్డికి గౌరవ వీడ్కోలు పలికారు. పోలీస్ అకాడమీలోని పరేడ్ గ్రౌండ్‌లో శివధర్‌రెడ్డికి గౌరవ వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, నూతన డీజీపీ సీవీ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 32 ఏళ్ల పోలీస్ జీవితంలో అనేక అనుభవాలు, జ్ఞాపకాలు మిగిలాయని డీజీపీ శివధర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు. పాత పోలీసింగ్ విధానాలతో పోలిస్తే ఇప్పటి పరిస్థితుల్లో పెద్ద మార్పులు వచ్చాయని డీజీపీ శివధర్ రెడ్డి గుర్తు చేశారు. పోలీస్-ప్రజల మధ్య దూరం తగ్గించేందుకు కృషి చేయాలని ఫ్రెండ్లీ పోలీసు విధానం తీసుకువచ్చామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసులపై వచ్చిన అభిప్రాయాల మార్పు కోసం చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భగా నూతన డీజీపీ సీవీ ఆనంద్‌కి అభినందనలు తెలియజేశారు. పోలీస్ శాఖలో డీజీపీ శివధర్ రెడ్డి సేవలు అద్భుతం అని కొత్త డీజీపీ సీవీ ఆనంద్ కొనియాడారు. పదవీ విరమణ పొందిన శివధర్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. శివధర్ రెడ్డి 32 ఏళ్ల పాటు ప్రజలకు విశిష్ట సేవలు అందించారన అన్నారు. నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో కీలకంగా పని చేశారని

2లో..

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణ పనులు వేగవంతం చేయండి.

**బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు.**



హుస్నాబాద్ ఏప్రిల్ 30 (తెలంగాణ వాణి ఆర్ సి) హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ దేవాలయంనకు దాదాపు 50 లక్షల నిధులతో ఆలయ మండప నిర్మాణ పనులు 2022 డిసెంబర్ లో పనులకు శంకుస్థాపన చేసినారని,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా మండపం నిర్మాణ పనులు పూర్తి కాలేదని, ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయడం లో నిర్లక్ష్యం చేస్తునట్లు కనపడుతుందని బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ అధికార ప్రతినిధి అయిలేనిమల్లికార్జున్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణ పనులు ఆలస్యంగా జరపడంతో భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం ఇప్పటికైన నిర్మాణ పనుల పై శ్రద్ధ చూపి పనులు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగినప్పటి నుండి ఇప్పటి వరకు జాతర వచ్చినప్పుడు మాత్రమే ఉత్సవ కమిటీ వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారని,హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే గెలిచి రాష్ట్ర మంత్రి వర్గం లో ప్రాతినిధ్య వహిస్తున్న కుడా దేవాలయలు పూర్తి స్థాయిలో పాలక వర్గం ఏర్పాటు చేయడం లేదని అన్నారు.ఆలయ అభివృద్ధి చేయుటకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకొనుటకు పాలక వర్గం ఉండాలని కోరారు. అదేవిధంగా శుక్రవారం రోజు నుశీడి జాతర జరుగనున్న నేపథ్యంలో రోజుకు వేలాది భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి, బొజ్జ హరీష్,మేకల వికాస్ యాదవ్,యాస శ్రీనివాస్, బూర వెంకన్న గౌడ్, దొంతబోయిన శ్రీనివాస్, కందుకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో నరసింహ జయంతి వేడుకలు

**పలు రకల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు**



భువనగిరి ( తెలంగాణ వాణి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి దేవాలయంలో గురువారం రోజు ఉదయం శ్రీ నరసింహ స్వామి జయంతి వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణా చార్యుల దివ్య కరములచే అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా చూడముచ్చటగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా స్వామివారికి స్నపన తిరు మంజనం నిర్వహించి , విశేషా అలంకరణ చేశారు. అనంతరం సుదర్శన నరసింహ హోమం నిర్వహించి దేశశాంతి సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడ జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2500 మందికి పైగా భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం



హసన్ పర్తి ఏప్రిల్ 30(తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని టీజీ ఎన్పీడీసీఎల్ ఏడి పోడేటి అశోక్ అన్నారు. గురువారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ లో పదవి విరమణ చేసిన సీనియర్ లైన్ మెన్ ఎనబోతుల రామ్ మోహన్ కు హసన్ పర్తి మండల విద్యుత్ ఉద్యోగులు ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు రామ్ మోహన్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏడి అశోక్ మాట్లాడుతూ రామ్మోహన్ టీఎస్ ఎన్పీడీసీఎల్ లో గత 33 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలందించి అంకితభావం, క్రమశిక్షణతో నిరాడంబర జీవితం గడిపిన మృదుస్వభావి, స్నేహశీలి, అని కొనియాడారు.ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదన్నారు. వారు జీవితాంతం ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏఈలు శిరీష్ కుమార్, సత్యనారాయణ, తరుణ్, లైన్ మెన్ లు రాజమౌళి, రవీందర్, రాజ్ కుమార్, రాజు, కిషన్ ,వాజిద్, రమేష్, శ్రీను, విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో

# పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ :ఏప్రిల్ 30 (తెలంగాణ వాణి విలేకరి) సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య,మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్,వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,ఇతర ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆఫ్ లైన్ నుండి ఆన్ లైన్ కి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు రావడం వల్ల మళ్ళీ ఆఫ్ లైన్ లో కొనుగోలు కేంద్రాలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ రైతులకు మనం అండగా ఉన్నామని తెలియడానికి ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తున్నాం.గ్రామాల్లో తాగునీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత మనది అధికారులతో సమన్వయం చేయడానికి ఈ అంశం మీద ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం.ప్రభుత్వం పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మంచి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి.మనమంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాం.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి.బడి బాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్ల సంఖ్య పెంచేలా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేల చర్యలు తీసుకోవాలి.కోహెడ మండలంలో ప్రతి గ్రామంలో ఆర్వీఎం మెడికల్ కాలేజీ ద్వారా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నాం. అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలిగ్రామాల్లో ప్రతి బూత్ లో బిఎల్ఏ నియమించాలి ఓట్ల సవరణ సర్ ద్వారా బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారు.తొలగించే ఓట్లు జాగ్రత్తగా పరిశీలించారు.దొంగ ఓట్లు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకోవాలి అని ఈ సమావేశంలో గ్రామాలు వేరు వేరుగా కూర్చొని సమావేశం ఎర్పాటు చేసుకొని గ్రామాల సమస్యలు,పెండింగ్ పనులు అంశాలు చెప్పడంతో పాటు ఐదు అంశాలపై ఐదుగురు




సభ్యులతో కమిటీ ఇవ్వాలి.గ్రామాల్లో మండలాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలి ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలి అని తెలియజేశారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

**కేసీఆర్ కప్ క్రీడాకారులకు కిట్లు అందజేసిన**

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ**



వేములవాడ, ఏప్రిల్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి) వేములవాడ అర్బన్ మండలంలో ఇటీవల దిగ్విజయంగా ముగిసిన కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు, బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు క్రికెట్ కిట్లను అందజేశారు. మండలంలోని ఆరు జట్ల క్రీడాకారులకు ఈ కిట్లను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కప్ టోర్నమెంట్ వల్ల గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి రావడమే కాకుండా, వారిలో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని పేర్కొన్నారు.యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపేలా ప్రోత్సహించడంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్లప్పుడూ ముందుంటారని గుర్తు చేశారు. క్రికెట్‌తో పాటు భవిష్యత్తులో కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ టోర్నమెంట్లు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సర్పంచులు రెడ్డవేణి పరశురామ్, ఊరడి సునీత రాజిరెడ్డి, ముత్త సంజన మహేష్, ఉప సర్పంచ్ ఈర్నల రాజు, సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకం అందజేసిన కొండ మీరాతాయి



నాగిరెడ్డిపేట మండలం ఏప్రిల్ 30:( తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డిపేట మండలంలోని పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సాహకంగా సహాయం చేసిన మండల బిజెపి నాయకురాలు కొండామీరాతాయి . ఇందులో భాగంగా మండల టాపర్ గా నిలిచిన రంగి శ్రీదీప్ కి 600 కు గాను 574 మార్కులు సాధించి, గొప్ప నైపుణ్యాన్ని చాటుకున్నాడు . ఇందు మూలాన కొండమీద 3 వేల రూపాయల ఆర్థిక సాయం అందించింది . రాబోయే రోజుల్లో తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఉన్నత విద్యాబుద్ధులను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కొండ మీరతాయి తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మార్వో బిక్షపతి



నాగిరెడ్డిపేట మండలం ఏప్రిల్ 30:( తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డి పేట మండలంలోని మూడు గ్రామాలకు చెందిన ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ బిక్షపతి సందర్శించారు . బంజారా , పోచారం వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు . ధాన్యం చేయను నిర్ధారించి, తూకం వెయ్యాలి అన్నారు . లారీల రవాణా రహదారిను పరిశీలించారు . హమాలీలతో మాట్లాడి వద్ద కొనుగోలు వేగవంతం చేయాలని సిబ్బందకి, సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇచ్చారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఆర్ఐ , వివో ఆర్, రైతులు సీసీలు తదితరులు పాల్గొన్నారు

# సమయపురం మారమ్మ కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలి

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



కుత్బుల్లాపూర్ (తెలంగాణ వాణి) 126 – జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సమయపురం మారెమ్మ ( మహాలక్ష్మి) మరియు స్త్రీల శ్రీరామలింగేశ్వర మరకత లింగ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ సమయపురం మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ,ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొలిచిన వారి కొంగు బంగారం సమయపురం మారమ్మ కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పి. సెంథిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ఎం.శ్రీధరాచార్యులు, ధర్మకర్తలు పి. రామకృష్ణ, కె. శివరాజ్, కమిటీ సభ్యులు రవి, షణ్ముఖం, వెంకటేశ్వరరావు, తిరుమల రెడ్డి, రవీంద్ర చారి, దినేష్ సింగ్, మల్లా చారి, నాగ చారి, విజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు బ్రహ్మానందా చారి, ఎండి. ఆజాం, విటల్ ముదిరాజ్, మెట్ల శీను, బిఎస్ఆర్ నాని, నాగరాజు, సయ్యద్ సాజిద్, భూపతి రెడ్డి, యాదగిరి, మనోజ్, పాపిరెడ్డి, మధు, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీ

**బస్సులో ఫోన్ మరిచిపోయిన**

**తిరిగి అందజేసిన కండక్టర్. చిన్నమ్మ**

**అభినందించిన బస్టాండ్ కంట్రోలర్. గంధం జాన్ రాజ్**

వనపర్తి , ఏప్రిల్ 30, (తెలంగాణ వాణి ప్రతినిధి) ఆర్టీసీ బస్సులో ఫోన్ మరిచిపోయి వెళ్లిన ప్రయాణికురాలికి (ఉద్యోగికి )తిరిగి అప్పగించి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. వివరాలు ఇలా గురువారం ఉదయం వనపర్తి నుంచి గద్వాల్ వెళ్తున్న బస్సులో వనపర్తి మెడికల్ కళాశాలలో పని చేస్తున్న ఉద్యోగి ప్రయాణించారు. అయితే వనపర్తి బస్టాండ్ నుంచి బయలు దేరిన ఉద్యోగి మర్రికుంట వద్ద ఫోన్ మరిచి బస్ దిగిపోయారు. కొద్దిసేపటికే తేరుకొని ఆందోళన చెందారు. వెంటనే ఆమె పాత్రికేయులు బొడ్డు పల్లి లక్ష్మణ్ ద్వారా వనపర్తి రూరల్ ఎస్ఐ. రిషి కేశ్ ని సంప్రదించారు. వెంటనే ఎస్ఐ. రిషి కేశ్ ఫోన్ లొకేషన్ కనిపెట్టారు. దాని ద్వారా వనపర్తి బస్టాండ్ కంట్రోలర్.గంధం జాన్ రాజ్ సంప్రదించారు.వారు బస్సు కండక్టర్ చిన్నమ్మ ను ఫోన్ ద్వారా సంప్రదించగా, ఫోన్ బస్సులో దొరికిందని తన వద్దే ఫోన్ ఉందని చెప్పారు. గద్వాల్ నుంచి వనపర్తి బస్టాండ్ కు మధ్యాహ్నం 1 గంటకు చేరుకున్న తర్వాత బస్సు కండక్టర్. చిన్నమ్మ వనపర్తి బస్టాండ్ కంట్రోలర్.గంధం జాన్ రాజ్ కు ఫోన్ అప్పగించారు. వారి సమక్షంలో సదరు ఉద్యోగికి ఫోన్ అప్పగించారు. అనంతరం విధి నిర్వహణలో ఉండి ఫోన్ భద్రపర్చిన కండక్టర్. చిన్నమ్మ ను ప్రత్యేకంగా అభినందించారు. బస్సులో మరిచిపోయిన ఫోన్ నిజాయితీగా అప్పగించిన కండక్టర్. చిన్నమ్మ కు సదరు ఉద్యోగి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహకరించిన రూరల్ ఎస్ఐ. రిషి కేశ్ ,వనపర్తి బస్టాండ్ కంట్రోలర్.గంధం జాన్ రాజ్, పాత్రికేయులు బొడ్డుపల్లి లక్ష్మణ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# విద్యార్థులను అభినందించిన సర్పంచ్ నక్క రాజవ్వ -రాజయ్య



జగిత్యాల/బుగ్గారం (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని సర్పంచ్ నక్క రాజవ్వ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుభవజ్ఞుల ఉపాధ్యాయుల చేత స్టడీ పరంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో శ్రద్ధతో చదివి మంచి ఫలితాలు పొంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా పాటుపడుతున్న విద్యార్థిని విద్యార్థులకు నా యొక్క దీవెనలు అంటూ అభినందించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన కేతి శ్రావ్య (544), విష్ణు ప్రియ(539) లతో పాఠశాలలో 39 మంది పరీక్షలు రాయగా 20 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. అత్యంత ఫలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీనివాస్, సి ఆర్ పి పురుషోత్తం, సిబ్బంది నాగరాజు, నరసయ్య, లలిత,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలోమౌళిక వసతులను అభివృద్ధి పరుస్తాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద..**



కుత్బుల్లాపూర్ (తెలంగాణ వాణి) సీఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి విజి హోమ్స్ నందు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ , అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వీధి దీపాలు వెలగకపోవడం, దోమల బెడద, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, ఫుట్ పాత్ ల నిర్మాణం వంటి సమస్యలను స్థానిక కాలనీలవాసులు ఎమ్మెల్యే విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా గత 12 ఏళ్లుగా కుత్బుల్లాపూర్ లోని జిహెచ్ఎంసి తో పాటు శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనను మరింత అభివృద్ధి చేస్తామని, వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు దోమల బెడద సమస్యను వెంటనే అరికట్టెందుకు ఫాగింగ్ చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, ఈఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ డీజీఎం శ్రీవాణి రెడ్డి, ఏఈ శ్రీనివాస్ లతో పాటుగా వివిధ విభాగాల అధికారులు, వీజీ హోమ్స్ వాసులు సతీష్ గౌడ్, పరమేశ్వర్,సూర్య ప్రకాష్, ప్రదీప్, కిరీటి, సురేందర్, ప్రణీత్, రంజిత్, గోపి, భరత్, వినోద్, అరుణ్, సాయి, సతీష్, సుజిత్, శివా, వెంకట్, రమేష్, చక్రి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు జెండా కుమార్, తెల్లా వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, నాయకులు వాసుదేవ రెడ్డి మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి, విమల్, మహిళా నాయకురాలు శారదా, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జిహెచ్ఎంసి కఠిన చర్యలు







రామచంద్రపురం/తెల్లాపూర్ (తెలంగాణ వాణి ప్రతినిధి) తెల్లాపూర్ పరిధిలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై అనుమతి లేకుండా హోర్డింగ్స్ ఏర్పాటు చేసిన వారిపై జిహెచ్ఎంసి అధికారులు గురువారం కఠిన చర్యలు చేపట్టారు. ప్రజల నడకకు అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలను గుర్తించిన అధికారులు, ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు, స్టాళ్లు, అలాగే అనధికారిక హోర్డింగ్స్‌ను తొలగించి రహదారులను శుభ్రపరిచారు. ఈ చర్యలతో పాదచారులకు సౌకర్యం కల్పించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా కొంతవరకు తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు. ఇకపై కూడా ఇలాంటి ఆక్రమణలు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన జిహెచ్ఎంసి అధికారులు, ప్రజలు సహకరించి నగరాన్ని శుభ్రంగా మరియు క్రమబద్ధంగా ఉంచాలని కోరారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్




నాగిరెడ్డి పేట (తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డి పేట మండలంలోని పల్లె బొగడ తండా గ్రామంలో గురువారం రోజున ఉపాధి హామీ పనులను తనిఖీ చేయడానికి ఎంపీడీవో ప్రవీణ్ వచ్చారు . ఎంపిడిఓ ప్రవీణ్ కూలిలతో మాట్లాడుతూ...ఈ రోజుల్లో నమోదవుతుంది ఎండ తీవ్రత నుండి తట్టుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి . వడదెబ్బలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలి. కొలతల ప్రకారం పనులను చేయాలని సూచించారు . ఇట్టి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు .

# కన్నుల పండువగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ (తెలంగాణ వాణి ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం నాంపల్లి గుట్టపై వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఉదయం నుంచే నాంపల్లి గుట్ట భక్తుల జయజయధ్వానాలతో మార్మోగిపోయింది. ఆలయాన్ని రంగురంగుల పూలమాలలు, విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య, సర్వాంగ సుందరంగా అలంకరించిన స్వామివారి కళ్యాణ తంతును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని,రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అంతకుముందు ఆలయ ఈవో రమాదేవి ఆయనకు ఘనస్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేశారు.?కళ్యాణానంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించి, శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నాంపల్లి గుట్టను భక్తులకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులను, సిబ్బందిని అభినందించారు.



## లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో మాజీ మంత్రి కొప్పుల

**అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం**




ధర్మారం (తెలంగాణ వాణి ) శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవ తిరుకళ్యాణోత్సవ వేడుకలు ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం రోజున నిత్యారాధన, స్వామి వారిని ఊర్లో నుండి ఎదుర్కొని కళ్యాణ మండపానికి చేరుకున్నారు. శ్రీశ్రీశ్రీ శ్రీహరి మౌన స్వామి రోటి గూడెం గారిచే హోమ 18 కుండములచే గీత పారాయణ హోమం మాల ధారణ ధరించిన భక్తులతో జరిపించారు. శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా ఆలయ అర్చకులు బైరి హరీశాచార్య, నాగరాజు శ్రీనివాసచార్య, నాగరాజు మహేంద్ర చార్య, జరిపించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందారు. హోమం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద గోష్టి భక్తులకు అందజేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణ వేడుకలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. గ్రామ పెద్దలు మేన్నేని నర్సింగరావు, మేడారం సింగిల్ విండో మాజీ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మేన్నేని వెంకటేశ్వరరావు, రాంబాబు, గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్, నాయకంపల్లి తండా సర్పంచ్ శైనేని రవి, ఉప సర్పంచ్ పూసాల మల్లేశం, మాజీ సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, నీలం నర్సయ్య, బద్దం నరసింహ రెడ్డి, బద్దం తిరుపతి రెడ్డి, నోముల రాజిరెడ్డి, ఏథుల్ల. అంజయ్య, గూడూరి లక్ష్మణ్, కోయడ రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్,బుచ్చిరెడ్డి, వివిధ గ్రామాల భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడలో జనగణన 2027పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్ల శిక్షణ శిబిరం**



వేములవాడ (తెలంగాణ వాణి ప్రతినిధి) జనగణన – 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్,సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, చైర్మన్ పుల్కం రాజు జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని, అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని, వార్డులలో కుటుంబాల వివరాల సేకరణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న కౌన్సిలర్లకు గాని వార్డ్ ఆఫీసర్లకు గాని మాకు గాని తెలుపగలరని,ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ శిక్షణ బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎలిమినేటర్స్, ట్రైనర్స్ ఏం.లక్ష్మణ్, తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ రాకేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతికి కారణమైన వ్యక్తికి రెండేళ్ల జైలు

జగిత్యాల (తెలంగాణ వాణి ప్రతినిధి) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన దాసరి పోచయ్య కుమారుడు హరీష్ (7) 2021,2,28 న కిరాణా దుకాణానికి వెళ్లి తిరిగి వస్తుండగా, ఉదయం సుమారు 11 గంటల సమయంలో జాతీయ రహదారి పక్కన నడుచుకుంటూ వస్తున్నాడు. ఈ సమయంలో ధర్మారం నుండి లక్షేటిపేట వైపు వెళ్తున్న ఏపీ 01–ఎక్స్ 3483 నంబర్ గల తుఫాన్ జీప్ డ్రైవర్ అబ్దుల్ జలీల్ ఏ అబ్దుల్లా జలీల్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి హరీష్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హరీష్ తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై బాలుడి తండ్రి దాసరి పోచయ్య వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేశారు. సాక్షులను పరిశీలించిన ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి నిందితుడు అబ్దుల్ జలీల్‌ను దోషిగా తేల్చి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజేశ్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, వెల్గటూర్ ఎస్సై కె. ప్రేమ్ కుమార్, ధర్మపురి సిఐ కె. రామ్ చందర్ రావు చార్జ్ షీట్ దాఖలు చేయగా, సి ఎమ్ ఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రతీ రోజు త్రాగు నీరు అల్పాహారం అందజేత

**మానవత దృక్పథంతో అందిస్తున్న**

**మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరస గౌడ్**



జగిత్యాల /బుగ్గారం (తెలంగాణ వాణి విలేఖరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలకు గత 15 రోజుల నుండి మినరల్ వాటర్ అల్పాహారం మానవత దృక్పథంతో వారి కష్టాన్ని గ్రహించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్స గౌడ్ ఈ కార్యక్రమంలో సంబధిత అధికారులతో పాటు గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ –రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య – శ్రీనివాస్ , వార్డు సభ్యులు బెజ్జారాపు రాజు, దూడ పోచరాజు,గ్రామ శాఖ అధ్యక్షులు కోడిమ్యల రాజన్న, నగునూరి శ్రీనివాస్ ఇల్లందుల శ్రీనివాస్, పెద్దణవేని రాజేందర్, నవీన్ రాకేష్, వినయ్ తో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## హైదరాబాద్‌లో భట్రాజు సంఘం ఎన్నికపై వివాదం

**కోరం లేకుండా ఎన్నికలు?**

**అధ్యక్షుడిగా బాహ్య వ్యక్తి ఎంపిక ఎన్నికలపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు**

**ఎన్నిక రద్దు చేయాలని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ డిమాండ్**



హైదరాబాద్( తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం హైదరాబాద్ జిల్లా–1 శాఖలో ఇటీవల నిర్వహించిన ఎన్నిక వివాదాస్పదంగా మారింది. మార్చి 22, 2026న జరిగిన ఈ ఎన్నికలను రద్దు చేయాలని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ రిజిస్ట్రార్ మరియు హామీల కార్యాలయానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సంఘ ప్రతినిధుల ప్రకారం, ఈ ఎన్నికలు సరైన కోరం లేకుండా నిర్వహించబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో సుమారు 120 కుటుంబాలు ఉన్నప్పటికీ, కేవలం 28 మంది సభ్యులతోనే ఎన్నికలు జరపడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. పలువురు సభ్యులు ఎన్నికల ప్రక్రియ గురించి ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇక అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రాంతం వాసి కావడం హైదరాబాద్ జిల్లా–1కు చెందినవారు కాకుండా మెడ్చల్–మల్కాజిగిరి జిల్లాకు చెందినవారని కమిటీ పేర్కొంది. అదనంగా సంఘ ఉపనిబంధనలను ఉల్లంఘిస్తూ సరైన సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలు నిర్వహించారని, తమ జిల్లాల్లో నివసించని వ్యక్తులను బాధ్యతలలో నియమించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మార్చి 22న జరిగిన ఎన్నికల ఫలితాలను తక్షణమే రద్దు చేసి, అర్హులైన సభ్యులందరిని నమోదు చేసుకునేందుకు గడువు ఇవ్వాలని కమిటీ కోరింది. అలాగే, అధికారిక పర్యవేక్షణలో పారదర్శకంగా తిరిగి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై విచారణ జరిపి, కొత్త ఎన్నికల తేదీని ప్రకటించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కమిటీ కోరింది.

## పదవ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



హుజురాబాద్: (తెలంగాణ వాణి) పదవ తరగతి ఫలితాలలో ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని వి.అశ్విత 587 మార్కులతో మండల టాపర్ గా మొదటి స్థానంలో నిలిచింది. 575 మార్కులతో నబిహా కౌసర్, 574 మార్కులతో పి.పూజ, ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే 572 మార్కులు బి.భావన, 570 మార్కులు కే.శివాని, 566 మార్కులు ఈ.కౌశిక్, 560 మార్కులు సిహెచ్ విశ్వతేజ, 551 మార్కులు, 551 మార్కులు ఎమ్.సోనీ లకు వచ్చాయి. మండల స్థాయిలో ముందు వరుసలో వరుసగా 9 మంది శ్రీ చైతన్య విద్యార్థులు ఉన్నారు. 43 మంది విద్యార్థుల్లో 27 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. 100 శాతం ఫలితాలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ బండారి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టాపర్స్ గా నిలిచిన శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులను పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ తిరుమలరెడ్డి, అకాడమిక్ డీన్ రజనీకాంత్ లు అభినందించారు. స్వీట్లు పంచి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అద్భుతమైన ఫలితాల పట్ల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



ఇబ్రహీంపట్నం (తెలంగాణ వాణి విలేకరి) పార్టీలకు అతీతంగా ప్రభుత్వం చేయూతని అందిస్తుందని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. జగిత్యాల జిల్లాఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన గుంటి భూమక్క కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆయన నివాసంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా అవసరం ఉన్న ప్రతి కుటుంబానికి ఈ సహాయంఅందుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో చికిత్స ఖర్చులు భరించలేని వారికి ఈ నిధి ద్వారా ప్రభుత్వం వెంటనే చేయూతనిస్తుందని తెలిపారు. లబ్ధిదారురాలు గుంటి భూమక్క కు ప్రభుత్వం అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూత్త నారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి అమ్ముల పవన్, వినోద్, మిట్టపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

**డిఆర్డీవో రఘువరణ్**



రాయికల్: ఏప్రిల్ 30(తెలంగాణ వాణి) గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జగిత్యాల డిఆర్డీవో రఘువరణ్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామంలో ఖండిత కంధకాల పనులు,గ్రామ వన నర్సరీ,గ్రామైఖ్య సంఘం భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం కూలీలు పనులు చేసి ప్రభుత్వం ఇస్తున్న వేతనం పొందాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6 గంటల వరకు పనుల్లోకి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి, సర్పంచ్ భారతపు రాజేష్, ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్లు విజయ్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచలం, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు భరోసా

**– షీ టీం అవగాహన సదస్సులు**




జగిత్యాల: ఏప్రిల్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి) జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు షీ టీం, భరోసా టీం సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీలలో అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మహిళలు, పిల్లలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు.

మహిళా హక్కులు, భద్రతకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టంపై వివరించారు. లింగ సమానత్వం ప్రాముఖ్యతను తెలియజేసి, సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవంగా చూడాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ వినియోగం, మద్యపానం, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# ఆస్తి పన్నుపై ఎర్లీ బర్డ్ సందడి

**ముందస్తు చెల్లింపుతో భారీగా ఆదా!**

**ఆస్తి పన్ను వసూళ్లలో దూకుడు**

**ఎర్లీ బర్డు ద్వారా రూ.27.18 కోట్లు జమ!**

పటాన్ చెరు (తెలంగాణ వాణి రిపోర్టర్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, శేర్లింగంపల్లి జోన్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అమీన్పూర్ సర్కిల్లో ఆస్తిపన్ను వసూలు ముమ్మరంగా సాగాయి. రూ.27.18 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు చేసామని తెలిపారు. ఎర్లీ బర్డు స్కీం, ప్రత్యేక డ్రైవ్ ద్వారా అమీన్పూర్ సర్కిల్లో ఏకంగా రూ.27.18 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేసి అధికారులు రికార్డు సృష్టించారు. 5 శాతం రాయితీపై విస్తృత ప్రచారం ఎర్లీ బర్డు పథకం కింద ఏప్రిల్ 30 లోపు పన్ను చెల్లించే వారికి లభించే ఐదు శాతం రిబేట్ గురించి ప్రజలకు మరియు వ్యాపారస్తులకు అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు ఏఎంసీలతో కూడిన ఐదు వేరు వేరు బృందాలుగా ఏర్పడి రెవెన్యూ సిబ్బంది భాగస్వామ్యంతో వివిధ వ్యాపారులకు అవగాహన కల్పించి ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని అన్నారు. గురువారం హిందుస్థాన్ కోకా కోలా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ స్పందించి రూ.85,77,866 లు రానే మద్రాస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ స్పందించి రూ.9,78,302 లు మరియు టియానిష్ లాభరోటరిస్ రవి లిమిటెడ్ సంస్థ రూ.3,30,137 లు , రహి ట్రాక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ 3,19,494 లు మరియు వివిధ టాక్స్ పేర్ల నుండి మొత్తం రూపాయలు 2,28,10,302 ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం 24.71 కోట్లు వసూలు కాగా ఈ ఆర్థిక సంవత్సరానికి 10 శాతం అదనపు టార్గెట్ కలిపి మొత్తం 27.18 కోట్లు ఆస్తిపన్ను ఎర్లీ బర్డ్ స్కీం కింద వసూలు చేయుటకు కమిషనర్ టార్గెట్ నిర్వహించడం జరిగింది. కమిషనర్ శేర్లింగంపల్లి వారి ఆదేశములకు అనుగుణంగా విధించిన టార్గెట్ ను అధిగమిస్తూ రూ.27.84 కోట్లు ఆస్తిపం వసూలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కమిషనర్ జిహెచ్ఎంసి సిఎంసి వారు కల్పించిన ఎర్లీ బర్డ్ స్కీమ్ కింద ఐదు శాతం రాయితీని సద్వినియోగం చేసుకుంటూ పెద్ద మొత్తంలో ఆస్తి పన్నులు చెల్లించి సిఎంసి అభివృద్ధికి తోడ్పడుతున్న ఆస్తి పన్ను చెల్లింపు దారులు అందరికీ, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఆస్తి పన్ను



వసూళ్లలో బాధ్యతయుతంగా పనిచేసిన ఏఎంసీలను మరియు రెవెన్యూ సిబ్బందిని డిసి అభినందించారు. ఆస్తి పన్ను వసూలు కార్యక్రమంలో ఏఎంసీలు జి మనోహర్, టీ నర్సింలు, జి మల్లికార్జున స్వామి, సాయిలు, శ్రీధర్, బిల్ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ సీపీఐ ఆందోళన

హైదరాబాద్/ శేరిలింగంపల్లి ఏప్రిల్ 30 (తెలంగాణ వాణి విలేకరి) కబ్జాల నుండి కాపాడకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్న సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు. శేరిలింగంపల్లి మండలపరిధిలోని ఖానామెట్ చెరువును కొంతమంది బిల్డర్లు కబ్జా చేసి దానికి కూకట్ పల్లి సర్వే నెంబరు జత చేసి చెరువులు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, టి.రామకృష్ణ డిమాండ్ చేశారు శేర్లింగంపల్లిలోని భూములకు కోట్ల రూపాయల విలువ ఉండడంతో అక్రమ కబ్జాదారులు ఇట్టి భూములపై కన్ను వేసి లేని సర్వే నెంబర్లను సృష్టించి చెరువులను నాలాలను కుంటలను కనుమరుగు చేసి వేలకోట్ల రూపాయలను అర్జిస్తున్నా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరించడం ఏమిటని వారు నిలదీశారు. ఖమ్మం జిల్లా వెలగమట్లలో మన హైదరాబాదులో పేదలు నిర్మాణం చేసుకున్న పూరి గుడిసెలను రాత్రికి రాత్రే కూల్చేసిన హైడ్రా అధికారులు ధనవంతులు నిర్మాణం చేస్తే ఇండ్లు కనబడడం లేదా అని వారు ప్రశ్నించారు. హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే అక్రమ కబ్జాదారులపై కొరడా జులిపించి తక్షణమే కూల్చివేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేకపోతే వారితో హైడ్రా కుమ్మక్ అయిందని ప్రజలు నమ్మే అవకాశాలు ఉన్నాయని అన్నారు. చిత్తశుద్ధి



నిరూపించుకోవడానికి అయినా హైడ్రాధికారులు ఈ అక్రమ కబ్జాదారులపై కేసులు పెట్టి అరెస్టులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అక్రమ కద్యాదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అలాగే హైడ్రాధికారులను కలిసి అప్పటికి చర్యలు తీసుకోకపోతే కోర్టుకు సైతం వెళ్తామని అన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. చందు యాదవ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే. వెంకటస్వామి, పార్టీ నాయకులు తుపాకుల రాములు, ఖాసీం, వెంకటేష్, జెట్టి శ్రీను, తిరుపతయ్య, కిరణ్, బాలస్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి ఆశీస్సులుంటే విజయాలు మన వెన్నంటే

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల (తెలంగాణ వాణి) శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి ఆశీస్సులు ఉంటే విజయాలు మన వెన్నంటే ఉంటాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కోరుట్ల నియోజక వర్గ పరిధిలోని మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో గురువారం జరిగిన శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి జాతర మహోత్సవం పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆయన నిర్వహించారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీని యర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆ దేవుని వేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ చల్ల పద్మ లింగం,జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచు లు,కాంగ్రెస్ నాయకులు,కార్య కర్తలు,భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని మనిషి పరంజ్యోతి

**ఆయన మృతి పార్టీకి తీరని లోటు**

**పరంజ్యోతి పార్ధివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) మాజీ జడ్పీటీసీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిడ్ల పరంజ్యోతి మృతిపట్ల మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పరంజ్యోతి మృతి పార్టీకి తీరని లోటని, పార్టీకి ఆయన చేసిన సేవల గురించి ఎంత చెప్పిన తక్కువే నని పేర్కొన్నారు. అయితే కొత్తగూడెం జెడ్పిటీసీ గా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎవరు మరువలేరన్నారు. ఆయన పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బూతు స్థాయి నుండే కేసీఆర్ జైత్రయాత్ర ప్రారంభం కావాలి

**-కెసిఆర్ ను సీఎం చేసే వరకు నిద్రపోరాదు**

**ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త శ్రమించాల్సిందే**

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు**





కొత్తగూడెం (తెలంగాణ వాణి) కెసిఆర్ ను ముఖ్యమంత్రిని చేసే వరకు నిద్రపోకుండా ప్రతి నాయకుడు శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి , బి ఆర్ ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తలు, నాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస పార్టీని మరింత బలోపేతం చేసే వరకు ప్రతి ఒక్కరూ విశ్రమించకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ సూచనలతో ప్రతి ఒక్కరూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా సైనికుల్లా పని చేయాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ జిల్లా కార్యాలయంలో పోలింగ్ బూతు లెవెల్ సమావేశం నిర్వహించడం ప్రధాన గేయం పార్టీ బలోపేతం చేయడమేనన్నారు. పెద్ద ఎత్తున కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్ లో హర్షనీయమన్నారు. మే నెల లో ఏదైతే “సర్” కార్యక్రమం జరగనుందో దాంట్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలన్నారు. ఎవరైతే ఇప్పుడు పోలింగ్ బూతు లెవెల్ ఏజెంటగా ఉంటారో చాలా యాక్టివ్ గా ఉండాలని, అదేవిధంగా ఓటర్లను గుర్తించాలన్నారు. ముఖ్యంగా దొంగ ఓట్లను గుర్తించాలని త్వరలో శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. బాగా ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఇచ్చిన తరగతులను అర్థం చేసుకొని సార్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని సూచించారు. అనంతరం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోను జాగ్రత్తగా వ్యవహరించి దొంగ ఓట్లు, ఇంకా ఎక్కడా కూడా పోలింగ్ స్టేషన్ల వద్ద రిగ్గింగ్ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలింగ్ బూతు ఏజెంట్ల పై ఉంటుందని అన్నారు. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల్లో ఇటీవల లక్షల్లో దొంగ ఓట్లను తొలగించారని, మన రాష్ట్రంలోను మన నియోజకవర్గంలో కూడా దొంగ ఓట్లకు తావు లేకుండా చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ, మండల నాయకులు సర్పంచులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు,తాజా, మాజీ ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు బూతు లెవెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి "గిడ్ల" అకాల మరణం భాధకరం.

**మంచి మిత్రుడు ని కోల్పోయాం**

**నివాళులర్పించిన టియుడబ్ల్యూజే నాయకులు కల్లోజి**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి మెంబర్ గిడ్ల పరుణ్ జ్యోతిరావు అకాల మరణం బాధాకరమని టీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజు శ్రీనివాస్, మహమ్మద్ షఫీ లు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చుంచుపల్లి మండల పరిధిలోని 4ఇంక్లైన్ గ్రామపంచాయతీలో గల ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరంజ్యోతి పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడిగా, ఎంపీటీసీ, జడ్పీటీసీ మెంబర్ గా ఉన్న సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. అయన మరణానికి శాంతిని చేకూరస్తూ.. అయన మృతికి సంతాపన్ని తెలియచేశారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, టెంజు అధ్యక్షులు వట్టికొండా రవి, ఇతర జిల్లా కమిటీ సభ్యులు, పెనుగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అచ్చ నాగరాజు పాల్గొన్నారు.

# గిడ్ల పరంజ్యోతిరావు

## అకాల మరణం అత్యంత బాధాకరం

**ప్రజలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం**

**నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం**

**సామాన్య ప్రజల గొంతుకగా పరంజ్యోతిరావు ఎంతో గుర్తింపు పొందారు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతిరావు అకాల మరణం అత్యంత బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పరంజ్యోతిరావు మరణవార్త తెలిసిన వెంటనే సాబీర్ పాషా ఆయన నివాసానికి చేరుకుని, మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పరంజ్యోతిరావు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారని, నిరంతరం ప్రజల కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మాజీ జెడ్పిటిసిగా ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, ఆయన మరణం రాజకీయంగా, సామాజికంగా ఒక పెద్ద శూన్యాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకేసీమ్ ప్రాజెక్టు ప్రభావిత మరియు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా గౌతంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. గురువారం జరిగిన ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపించి, ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. వీకేసీమ్ ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు మాట్లాడుతూ, ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి గారు, వీకేసీమ్ ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు, గౌతంపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి సపవాట్ కళ్యాణి, గ్రామ కార్యదర్శి శర్మిల, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్, ఐ ఎన్ టి యు సి నాయకులు గోపు కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చలో విద్యుత్ సౌదా ముట్టడితో

# ట్రాన్స్కో, జెన్కో అధికారులకు చలనం

## విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు "మంద"




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి ట్రాన్స్కో,జెన్కో విద్యుత్ సంస్థలు తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన ముట్టడి కార్యక్రమం నిర్వహించడంతో ఆ విద్యుత్ సంస్థల అధికారుల్లో చలనం కలిగిందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు పేర్కొన్నారు. గురువారం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయితే యావత్ సింగరేణిలోని పన్నెండు ఏరియాలలోకు చెందిన దాదాపు 150 మంది కార్యకర్తలు చేసిన ఆందోళన ఫలితంగా జన్కో చైర్మన్ ఎస్. హరీష్, ఐఏఎస్ స్పందిస్తూ యూనియన్ ఆధ్వర్యంలో చేసిన డిమాండ్ సమంజసమైనదే అంగీకరించడం జరిగిందన్నారు. కాగా సింగరేణికి జెన్కో ద్వారా ఇవ్వాల్సిన రు.19 వేల కోట్లలో కనీసం నెలకు 200 కోట్లు చొప్పున కానీ లేక సంవత్సరానికి కనీసం రెండు వేల కోట్లు అయినా చెల్లిస్తామని వివరించినట్లు చెప్పారు. అయితే తద్వారా తమ భారం తగ్గదని, తమకు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా రావాల్సిన బకాయిలు రాకపోవటం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని తెలియజేశి నట్లు వివరించారు.సింగరేణి కంపెనీ సప్లై చేస్తున్న బొగ్గులో కొంత మట్టి తగ్గించాల్సిన అవసరం ఉందని, నాణ్యమైనకోల్ సప్లై చేయాలని, దానిపై సింగరేణి యాజమాన్యానికి ఆర్థిక ఇబ్బంది ఉందిని చెప్పినట్లు వివరించారు. జెన్ కో సింగరేణి కంపెనీకి ఇవ్వాల్సిన బకాయిలు ఇస్తే తప్పకుండా తమ యజమాన్యంతో మాట్లాడి నాణ్యత పెంచేందుకు తమ ఏజెంట్ సింగరేణి యాజమాణ్య దృష్టికి తీసుకెళ్తామని సిఐటియు నాయకత్వం తెలియజేసిందని పేర్కొన్నారు.అలాగే ట్రాన్స్కో చైర్మన్ లేకపోవడం వల్ల వారు చెల్లించవలసిన రు.27 వేల కోట్ల బకాయిల మెమోరండం ఆ సెక్షన్ అధికారులకు ఇచ్చి సమస్యను పరిష్కరించటానికి వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. తదుపరి సింగరేణి చైర్మన్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఈ విషయాలు తెలియజేస్తూ సింగరేణి బకాయిలు రాబట్టడం కోసం గట్టి కృషి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. సింగరేణి వివిధ ఏరియాలలో బొగ్గు తీసే పని పర్మినెంట్ కార్మికులతో చేపట్టాలని, అన్ని ప్రైవేటు కి ఇచ్చుకుంటూ పోతే కార్మికుల పరిస్థితి ఏమిటని దీనిపై తగిన చర్య తీసుకోవాలని కోరామని తెలిపారు. అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్న నేపథ్యంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని సూచించినట్లు తెలిపారు. సింగరేణి వ్యాపితంగా ఉన్న భూమిని ప్రభుత్వ భూమిని దారదర్తం చేయకుండా కార్మికుల సొంత ఇంటి పథకాన్ని కార్మికులకు కంపెనీకి ఎలాంటి భారం పడకుండా ఎలా అమలు చేయొచ్చు అనే విషయాన్ని వివరించామన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 1350 ఎకరాల స్థలాన్ని 40 సంవత్సరాలు పైగా ఉన్న పాత క్వార్టర్లు, కార్మికులకు కేటాయించటం వల్ల సొంత ఇంటి పథకాన్ని ఎలా అమలు చేయొచ్చో వివరించి దీనిని తప్పకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తామని అన్నారు.

అలాగే పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రు.91 కోట్లు కార్మికులకు చెల్లించటానికి ఉన్న ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. అలాగే మారుపేరుల సమస్య , విజిలెన్స్ సమస్యలు పరిష్కరించాలని చైర్మన్ కు విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలియజేశారు. సింగరేణిని నిర్వీర్యం చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుపట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని నిర్వీర్యం చేయటానికి ప్రయత్నిస్తే వారిని సింగరేణి వ్యాపితంగా ఉన్న 12 ఏరియాల ఎమ్మెల్యేలను ఓడించడం ద్వారా కేసిఆర్ ని "ఫా" హౌస్కు పరిమితం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణిని ఇబ్బందులకు గురి చేయటం గాని కార్మిక సమస్యలు పరిష్కారం చేయకుండా ఉంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి సింగరేణి కార్మికులు పట్టిస్తారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఇప్పటికైనా అన్ని యూనియన్లు కలిసి ఐక్యంగా పోరాటం చేయడానికి సిఐటియు సిద్ధంగా ఉందని మిగతా యూనియన్లు కూడా అందుకు కలిసి రావాలని కార్మికులు అందుకు సన్నద్ధం అయి అనేక పోరాటాలతో పాటు సమ్మె ద్వారానైనా పై విషయాల సాధన కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు జి రాజారావు విజయగిరి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మే డే పోరాట స్ఫూర్తితో

# కార్మిక లోకం ఐక్యం కావాలి

- జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ఎర్రజెండా రెపరెపలాడాలి
- శ్రామిక అడ్డాలు, బస్తీలు, గ్రామాల్లో మే డేను పండుగలా నిర్వహించాలి
- చికాగో అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి
- ఎనిమిది గంటల పనిదినం కోసం సాగిన చారిత్రిక పోరాటాన్ని చాటిచెపుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం (తెలంగాణ వాణి) మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక లోకం అంతా ఐక్యం కావాలని, జిల్లావ్యాప్తంగా ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

మే 1వ తేదీన జిల్లాలోని కార్మిక క్షేత్రాలు, శ్రామిక అడ్డాలు, బస్తీలు, గ్రామాలు, పార్టీ మరియు యూనియన్ కార్యాలయాలతో పాటు సింగరేణి బొగ్గుగనుల పరిధిలో ఎర్రజెండాను ఎగురవేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో నగర వీధుల్లో కార్మికులు చిందించిన రక్తం వృధా కాలేదని, ఆ పోరాట ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులని గుర్తు చేశారు. పెట్టుబడిదారీ వర్గాల అణచివేతను ఎదిరించి, శ్రమశక్తి విలువను ప్రపంచానికి చాటిచెప్పిన రోజు మే డే అని కొనియాడారు. 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు చేసిన ఆందోళనలు ప్రపంచ చరిత్రనే మార్చివేశాయని, నాటి పోరాట స్ఫూర్తి నేటికీ శ్రామిక వర్గానికి దిశానిర్దేశం చేస్తోందని అన్నారు. గాలి, నీరు లేని చీకటి గనుల్లో పనిచేసే బొగ్గు గని కార్మికుల నుండి, ఎండనక వాననక రెక్కలు ముక్కలు చేసుకునే వ్యవసాయ కూలీల వరకు అందరికీ మే డే ఒక ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, యజమానులకు కొమ్ముకాస్తోందని ఆయన విమర్శించారు. కష్టజీవుల హక్కులను కాలరాసే ఏ శక్తినైనా ఎర్రజెండా ముందు తలవంచాల్సిందేనని హెచ్చరించారు. కార్మికుల మధ్య చీలికలు తెచ్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి, సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. బానిసత్వం నుండి విముక్తి పొంది, గౌరవప్రదమైన జీవితం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి గ్రామంలోనూ, ప్రతి పని ప్రదేశంలోనూ మే డే వేడుకలను నిర్వహించి, ర్యాలీలు మరియు సదస్సుల ద్వారా కార్మికులను చైతన్యపరచాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని, ఈ మే డే వేడుకలు ఆ పోరాటాలకు పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, కందుల భాస్కర్, గెడ్డాడు నగేష్, గొనె మణి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లోనే 'మన బడి :మన భవిష్యత్తు' పనులు పూర్తి చేయాలి

- 868 పాఠశాలల్లో పెండింగ్ పనులపై కలెక్టర్ కఠిన ఆదేశాలు
- రూ. 12.34 కోట్ల నిధులతో మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం
- టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ పనులకు ప్రాధాన్యం
- విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యం
- మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమంలో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల, ఏప్రిల్ 30:** జిల్లాలో అమలవుతున్న మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వందేమాతరం సమావేశ మందిరంలో మన బడి - మన భవిష్యత్తు పెండింగ్ పనులపై సంబంధిత ఎంఈఓ లతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరై ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఈఓలు మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో సుమారు 868 పాఠశాలల్లో వివిధ మౌలిక వసతుల పనులు ఇంకా పూర్తి కావాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనుల పూర్తి కోసం దాదాపు రూ. 12.34 కోట్లు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి సదుపాయం, విద్యుద్దీకరణ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమం కింద అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ మరియు ఎలిమెంటరీ పాఠశాలల్లో పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను సర్వ శిక్షా అభియాన్ పథకం కింద అమలు చేస్తున్నామని వివరించారు.పాఠశాలల అభివృద్ధి ద్వారా విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా, విద్యార్థులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

# 'కర' – మూవీ రివ్యూ!



ధనుశ్ కథలను ఎంచుకునే తీరు .. పాత్రలను సెలెక్ట్ చేసుకునే విధానం ప్రత్యేకంగా ఉంటుంది. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథలనే ఆయన ఎంచుకుంటూ వెళుతుంటాడు. ఆ పాత్రలకు పూర్తి న్యాయం చేస్తుంటాడు. ఆయన సక్సెస్ గ్రాఫ్ కి ప్రధానమైన కారణం కూడా ఇదే. అలాంటి ధనుష్ నుంచి వచ్చిన తాజా చిత్రమే 'కర'. విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ రోజు (ఏప్రిల్ 30)న థియేటర్లకు వచ్చింది. 'కరసామి' (ధనుశ్)ను అతని సన్నిహితులంతా 'కర' అని పిలుస్తుంటారు. తన స్నేహితుడైన మురుగేశ్ తో కలిసి దొంగతనాలు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటాడు. మల్లి (మమితా బైజు)తో ఆయన పెళ్లి జరుగుతుంది. అయితే ఒక మారుమూల గ్రామంలో నివసించే అతని తల్లిదండ్రులకు ఈ విషయం తెలియదు. 16 ఏళ్ల క్రితం ఇంట్లో నుంచి డబ్బు తీసుకుని పారిపోయిన కరసామి కోసం వాళ్లు ఎదురుచూస్తూనే ఉంటారు. మళ్లీ ఇంతకాలానికి తన భార్యతో కలిసి కరసామి ఆ ఊళ్లో అడుగుపెడతాడు. కరసామి దొంగతనాలు మానేసి, ప్రస్తుతం తాను ఉంటున్న టౌన్లో బ్యాంక్ లోన్ తీసుకుని ఒక 'మెస్' పెట్టాలని అనుకుంటాడు. అందుకు షూరిటీగా తన 8 ఎకరాల భూమి కాగితాలు పెట్టుకోవచ్చనే ఉద్దేశంతో సొంత ఊరుకు వస్తాడు. అయితే అక్కడ పంటలు పండకపోవడంతో రైతులంతా అప్పులతో బాధలు పడుతుంటారు. తన తండ్రి వ్యవసాయం చేసే 8 ఎకరాల పొలంతో పాటు, మిగతా వాళ్లందరి భూములు బ్యాంకు తాకట్టులో ఉన్నాయనే విషయం అర్థమవుతుంది. మరికొంతకాలంలో ఆ పొలాలన్నీ ఆ బ్యాంకు జప్తు చేయనుందనే విషయం కరసామికి అర్థమవుతుంది. రైతులంతా ఇలా రోడ్డున పడుతుండటానికి సూత్రధారి ఒక ప్రైవేట్ బ్యాంకుకి చెందిన 'ముత్తు సెల్వన్' (జయరామ్) అనే విషయం కరసామి తెలుసుకుంటాడు. అతని బ్యాంకుకే కన్నం వేసి, ఆ డబ్బుని తిరిగి అదే బ్యాంకులో జమచేయాలని నిర్ణయించుకుంటాడు. ఆ ప్రయత్నంలో అతనికి ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి? వాటిని అతను ఎలా అధిగమిస్తాడు? అనేది కథ. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తూ ఉంటారు. తమకి పంటను ఇచ్చే భూమిని వాళ్లు దైవంగా భావిస్తూ ఉంటారు. తమ పూర్వీకుల సమాధులను కూడా పొలాలలోనే కడుతూ ఉంటారు. ఆ మట్టిలోనే తాము కూడా కలిసిపోవాలనే ఒక బలమైన కోరికతో ఉంటారు. తమ ప్రాణం పోతున్నా అలాంటి భూమిని అమ్ముకోవడానికి ఒప్పుకోరు. అలాంటి ఒక తండ్రి కథ ఇది. ఇక భూమి అనేది వారసత్వంగా తమకి సంక్రమించే ఆస్తిగా మాత్రమే కొందరు చూస్తుంటారు. తమ అవసరాల కోసం ఆ భూమిని అమ్మేయడానికి వాళ్లు ఎంతమాత్రం వెనుకాడరు. అలాంటివాళ్లకి ఆ నేలతో తమ తల్లిదండ్రులకు గల ఎమోషన్స్ అర్థం కావు. ఆ పొలాన్ని అమ్మేసుకుని అవతల పడాలనే వాళ్లు ఎదురుచూస్తుంటారు. అలాంటి ఒక బలమైన ఉద్దేశంతో ఉన్న ఒక కొడుకు కథ ఇది. కెరియర్ లో తనకి రావలసిన క్రెడిట్ ను ఇతర అధికారులు పట్టుకుపోతుంటే, అమాయకంగా చూస్తూ వచ్చిన పోలీస్ అధికారి భరతన్ (సూరజ్ వెంజరమూడు). రిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్న అతను, కరసామిని చట్టానికి అప్పగించి పేరు తెచ్చుకోవాలనే పట్టుదలతో ఉంటాడు. ఇక ధనదాహంతో ఆరాటపడే బ్యాంకు చైర్మన్ ముత్తు సెల్వన్ పాత్రలో జయరామ్ కనిపిస్తాడు.

ఈ నాలుగు ప్రధానమైన పాత్రల చుట్టూనే ఈ కథ తిరుగుతుంది. దర్శకుడు ప్రేక్షకుల దగ్గర ఏ విషయాన్ని దాచకుండా ఈ కథను నడిపించాడు. ఎవరు చేస్తున్నారు? .. ఎందుకు చేస్తున్నారు? అనే విషయం ఆడియన్స్ కి ముందుగానే చెప్పేస్తాడు. ఇక హీరో ఉద్దేశమేమిటో .. అతను ఏం చేయాలనుకుంటున్నది కూడా చెబుతాడు. తన ముందున్న సమస్యను హీరో ఎలా పరిష్కరిస్తాడు? అనేది తెలుసుకోవడం కోసం మాత్రమే ఆడియన్స్ వెయిట్ చేస్తూ ఉంటారు. ఈ కథలో కరసామి ఓ దొంగ. ఆయన దొంగతనానికి సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించిన విధానం ఈ సినిమాకి హైలైట్ గా అనిపిస్తుంది. పోలీస్ ఆఫీసర్ గా 'ఆడుకాలం' నరేన్ బ్యాంకు కి వచ్చిన సీన్ కూడా చాలా రోజుల పాటు గుర్తుండిపోతుంది. ఈ దృశ్యాలు సింపుల్ గా అనిపిస్తూ .. సీరియస్ గా కనిపిస్తూ .. కామెడీ టచ్ తో నవ్విస్తాయి. ఫ్యామిలీ ఎమోషన్స్ వైపు నుంచి కూడా ఈ కథ కనెక్ట్ అవుతుంది. ధనుశ్ పాత్రను డిజైన్ చేసిన విధానం బాగుంది. తన కోరిక నెరవేరితే చాలని అనుకున్న కరసామి, ఆ తరువాత తన తండ్రి కల నిజమైతే చాలని భావిస్తాడు. చివరికి తన ఊరంతా ఎదుర్కుంటున్న సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకుంటాడు. ఆయన పాత్రలోని ఈ మార్పులను ఆవిష్కరిస్తూ వెళ్లిన విధానం ఆకట్టుకుంటుంది. పేరు కోసం ఆరాటపడే పాత్రలో సూరజ్ వెంజరమూడు .. డబ్బు కోసం పరిగెత్తే పాత్రలో జయరామ్ నటన ఆకట్టుకుంటుంది. కేఎస్ రవికుమార్ పాత్ర నిడివి తక్కువే అయినా, ఆయన పాత్ర చూపిన ప్రభావం ఎక్కువేనని చెప్పాలి. మమితా బైజు నటన కూడా ఓకే. తేని ఈశ్వర్ ఫొటోగ్రఫీ బాగుంది. జీవీ ప్రకాశ్ కుమార్ బాణీలు ఓ మాదిరిగా అనిపిస్తాయి. నేపథ్య సంగీతం మాత్రం ఆకట్టుకుంటుంది.

ఈ కథ నిదానంగా మొదలవుతుంది .. నింపాదిగా నడుస్తుంది. ఎక్కడా హడావిడి కనిపించదు. అలాగని బోర్ అనిపించదు. ఎందుకంటే కథాకథనాలు .. సన్నివేశాలు బలంగా ఉంటాయి .. ఎమోషన్స్ తో ముడిపడి ఉంటాయి. యాక్షన్ సన్నివేశాలు ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి. ధనుశ్ కెరియర్లో ఒక మంచి కంటెంట్ గా నిలిచిపోయే ఈ సినిమాను ఫ్యామిలీతో కలిసి చూడొచ్చు.

## ఒక గంట నిద్రను కోల్పోతే..

### కోలుకోవడానికి నాకు నాలుగు రోజులు పడుతుంది: త్రిష



దక్షిణాది చిత్రసీమలో చెక్కుచెదరని అందంతో, తిరుగులేని క్రేజ్‌తో దూసుకుపోతున్న త్రిష ఇన్‌స్టాగ్రామ్ లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పుడూ గ్లామర్ ఫొటోలు, సినిమా అప్‌డేట్స్ ఇచ్చే త్రిష, ఈసారి తన వ్యక్తిగతమైన 'నిద్ర' గురించి చేసిన వింత లెక్క నెటిజన్లను అటు నవ్విస్తూనే, ఇటు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. "ఒక గంట నిద్రను కోల్పోతే, దాని నుండి కోలుకోవడానికి నాకు నాలుగు రోజులు పడుతుంది. ఈ లెక్కన నేను మళ్ళీ ప్రశాంతంగా నిద్రపోవాలంటే 2062 వరకు ఆగాల్సిందేమో" అంటూ త్రిష చేసిన కామెంట్ వైరల్ అవుతోంది. ఆమె సరదాగా అన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె షూటింగ్ షెడ్యూల్స్ ఎంత బిజీగా ఉన్నాయో, ఆమె ఎంతటి పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారో ఈ మాటలు ప్రతిబింబిస్తున్నాయి. త్రిష ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యుత్తమ దశలో ఉన్నారు. మెగాస్టార్ చిరంజీవితో భారీ సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర'తో పాటు, తమిళంలో సూర్యతో 'కరుప్పు' వంటి క్రేజీ ప్రాజెక్టులతో ఆమె డైరీ ఫుల్ అయిపోయింది.

వరుస ప్రయాణాలు, రాత్రింబవళ్లు షూటింగులతో తీరిక లేకుండా గడపడం వల్లే ఆమెకు సరైన విశ్రాంతి దొరకడం లేదని స్పష్టమవుతోంది. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న పుకార్లు, రాజకీయ అరంగేట్రంపై జరుగుతున్న ప్రచారం వంటివి కూడా ఆమెను కొంత ఒత్తిడికి గురిచేస్తుండవచ్చు. అందుకే తనకున్న మానసిక అలసటను ఇలా చమత్కారంగా సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

## సినిమాల్లోకి మంజుల మనవరాలు..

### - 'అగధ'తో ఎంట్రీ




ఒకప్పటి ప్రముఖ కథానాయిక మంజుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ఆమె మనవరాలు జోవికా విజయ్ కుమార్ వెండితెర అరంగేట్రం చేస్తున్నారు. ప్రముఖ దర్శకుడు ఎం.ఎస్. రాజు రూపొందిస్తున్న 'అగధ' చిత్రంతో ఆమె నటిగా పరిచయమవుతున్నారు. ఆసక్తికరంగా, జోవికా తల్లి వనిత విజయ్ కుమార్ ను కూడా 'దేవి' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం చేసింది ఎం.ఎస్. రాజే కావడం విశేషం. ఈ సందర్భంగా 'అగధ' చిత్రంలో జోవికా పోషిస్తున్న 'హరిణి' పాత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వర్షం కురుస్తున్న పురాతన నేపథ్యంలో, ఆమె కళ్లలో తీక్షణత, అంతర్లీనంగా ఉన్న శక్తిని ప్రదర్శిస్తూ పోస్టర్‌లో ఆకట్టుకున్నారు. ఈ పాత్ర కథలోని ఆధ్యాత్మిక, రహస్య అంశాలతో ముడిపడి ఉంటుందని తెలుస్తోంది. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. 85 రోజుల చిత్రీకరణ, భారీ సెట్లు, దాదాపు 45 నిమిషాల వీఎఫ్ఎక్స్‌తో 'అగధ' ప్రేక్షకులకు ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

## మలేరియాతో పోరాడుతూ

## షూటింగ్ పూర్తి చేసిన దీపికా..

### - 16ఏళ్ల నాటి విశేషాలు వెల్లడించిన లారా దత్తా



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె వృత్తిపట్ల ఉన్న అంకితభావానికి మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. 2010లో విడుదలైన హౌస్‌ఫుల్ సినిమా షూటింగ్ సమయంలో ఆమె ఎదుర్కొన్న కష్టాలను సహనటి లారా దత్తా తాజాగా బయటపెట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. లారా దత్తా తెలిపిన వివరాల ప్రకారం, ఇటలీలో జరుగుతున్న షూటింగ్ సమయంలో దీపికా పదుకొణె మలేరియా బారిన పడ్డారు. తీవ్రమైన జ్వరంతో, శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ సినిమా పనులు ఆగకూడదనే ఉద్దేశంతో ఆమె సెట్స్‌కు హాజరవుతూ తన భాగం షూటింగ్ పూర్తి చేశారు. ఆమెకు విపరీతమైన జ్వరం ఉన్నా, ఒళ్లు వణికిపోతున్నా ఒక్కసారి కూడా అసహనం చూపలేదు. కెమెరా ముందు నిలబడినప్పుడు మాత్రం ఎక్కడా అలసట కనిపించేది కాదు" అని లారా పేర్కొన్నారు. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్ చిత్రీకరణలో కూడా దీపిక తన పూర్తి శక్తిని పెట్టి నటించిందని ఆమె తెలిపారు. సెట్స్‌లో ఉన్న చిత్రబృందం దీపిక ఆరోగ్య పరిస్థితిని గమనించి వైద్య సదుపాయాలు కల్పించినప్పటికీ, ఆమె విశ్రాంతి తీసుకోవడంపై కన్నా షూటింగ్ పూర్తి చేయడానికే ప్రాధాన్యత ఇచ్చిందని వెల్లడించారు.

షాట్‌ల మధ్యలో మందులు వేసుకుని కాస్త విశ్రాంతి తీసుకుని, మళ్లీ కెమెరా ముందు నిలబడేదని చెప్పారు. ఈ సమయంలో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ వంటి సహనటులు ఆమెకు పూర్తి మద్దతు ఇచ్చారని లారా గుర్తుచేశారు. అయితే దీపిక చూపిన పట్టుదల మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచిందని తెలిపారు. దీపికా పదుకొణె కేవలం అందంతోనే కాదు, క్రమశిక్షణ, పనిపట్ల ఉన్న నిబద్ధతతోనే ఈరోజు గ్లోబల్ స్టార్‌గా ఎదిగిందని లారా ప్రశంసించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తాను ఒప్పుకున్న పనిని పూర్తి చేయాలనే లక్ష్యం ఆమెను ప్రత్యేకంగా నిలబెడుతుందని చెప్పారు. దాదాపు 16 ఏళ్ల క్రితం జరిగిన ఈ సంఘటన, నేటి యువ నటీనటులకు స్ఫూర్తిదాయకమని చెప్పొచ్చు. వెండితెరపై కనిపించే గ్లామర్ వెనుక ఎంత కష్టం దాగి ఉంటుందో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ఇక దీపికా పదుకొణే త్వరలో మరోసారి పండంటి బిడ్డకు జన్మనివ్వనుంది. ప్రస్తుతం అల్లు అర్జున్ రాకా చిత్రంతో పాటు పలు క్రేజీ ప్రాజెక్ట్స్‌లో నటిస్తూ అలరిస్తుంది.

## మోదుగ ఆకుల గంపతో అనుపమ..

## 'భోగి' నుంచి ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్!



యంగ్ హీరో శర్వానంద్ కథానాయకుడిగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'భోగి'. ఈ చిత్రం నుంచి తాజాగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'కందుల సులోచన రాణి' అనే పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఈ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన పోస్టర్‌లో అనుపమ పూర్తి గ్రామీణ యువతి అవతారంలో కనిపించారు. కాళ్లకు చెప్పులు లేకుండా మట్టి దారిలో నడుస్తూ, తలపై మోదుగ ఆకులు నింపిన పెద్ద గంపను మోస్తున్నారు. మరో చేతిలో ఆకులు, టిఫిన్ బాక్స్ పట్టుకుని ఉన్నారు. పాతకాలపు లంగావోణి, ఆమె ముఖంలో కనిపిస్తున్న దృఢమైన భావాలు పాత్రలోని తీవ్రతను సూచిస్తున్నాయి. వెనుక మట్టి ఇళ్లు, పశువులతో కూడిన పల్లెటూరి వాతావరణం కనిపిస్తోంది. ఈ చిత్రంలో సులోచన రాణి ప్రకృతితో మమేకమై జీవించే, ఎంతో ధైర్యంగల యువతిగా కనిపించనుందని తెలుస్తోంది. మోదుగ ఆకులతో విస్తరాకులు తయారు చేస్తూ జీవనం సాగించే ఆమె పాత్రలో సహనం, బలం రెండూ ఉట్టిపడతాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే. 1960ల ప్రారంభంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ కల్పిత గ్రామంలో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా 'భోగి' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో డింపుల్ హయతి మరో కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవల రాజమహేంద్రవరం, రంపచోడవరం, మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణను చిత్రబృందం పూర్తి చేసింది. తదుపరి షెడ్యూల్ మే మొదటి వారం నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభం కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి కిషోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రఫీ, కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్ అందిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 28న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com